"Is it true that so many among you who make the loudest noises about the acquisition of political rights, are not able to overcome their feeling of revulsion for those sixty millions of India who are suffering insustice, your brothers whom you regard as untouchable?.. Sixty million brothers... whom you have cut off and thrown away... I make this one appeal to all of you. Purify your heart with the water of love and promise that these millions will not remain for you untouchables... Their sons and daughters will study in our schools, their men and women will participate in our societies and all of us will join hands to realise the fulfilment of our national goal."

*మీలో చాలా మంది రాజకీయ హక్కుల కోసం మహా ఆర్భాటం చేస్తుంటారే? మీ దృష్టిలో అంటరానివాళ్లయి, అన్యాయానికి గురి అవుతున్న ఆరు కోట్ల సోదరుల పట్ల మీకున్న ఏహ్యభావాన్ని మీరు తొలగించు కోగలిగారా? ఆ ఆరుకోట్ల మంది మీరు తెగ తెంపి బయట పారవేసిన మీ సోదరులు కారా? మీ అందరినీ నేను కోరేదొక్కటే. ప్రేమ అనే నీటితో మీ హృదయాలను శుద్ధి చేయండి. ఈ కోట్లాది సోదరులను ఇంకెంద మాత్రమూ అస్పృశ్యు లుగా చూడబోమని మాట ఇవ్వండి. వారి బిడ్డలను మన పాఠశాలల్లోనే చదవనిస్తామని చెప్పండి. వారి స్త్రీ పురుషులను మన సమాజంలో కలుపు కుంటామనీ, జాతీయ లక్ష్యాన్ని సాధించ టానికి వారూ మనమూ చేతులు కలుపు తామనీ చెప్పండి.*

కిందటి శతాబ్దంలో సహ్య నిరాకరణో ద్యమం ఇంటా మొదలే కాకముందు భారత జాతీయ కాంగ్రెసు మహాసభ నుద్దేశించి ఒక గొప్ప నాయకుడు చేసిన ఉద్బోధ ఇది! ఇలా చెప్పగానే చాలామందికి వెంటనే మహాత్మా గాంధి గారు గుర్తుకొస్తారు.

ఔను మరి. అంటరానితనాన్ని పారదోల డానికి అహరహం పరితపించి నవాడు... స్వరాజ్యం సాధించటం కంటే అస్పృశ్యత పోగొట్టటం ముఖ్యమని ఘోషించినవాడు.. నూటికి నూరుపాళ్లు అస్పృశ్యత నిర్మూలిస్తే తప్ప దేశంలో ఏ ప్రాంతానికీ సత్యాగ్రహం చేపటే అర్హత ఉండదని నిక్కచ్చిగా



నిర్బంధించినవాడు లి మహాత్ముడేనని ఎందరి నోటో విన్నాము. చరిత్ర పుస్తకాల్లో తెగ చదివాము కదా?

నిజానికి-గాంధీగారి కంటే చాలాముందే అస్పృశ్యత నిర్మూలనకు చిత్తశుద్ధితో ఉద్యమించినవాడు... ఆ క్రమంలో కల్లనూ కపటాన్నీ నిర్భయంగా ఎదిరించి, గాంధీ గారితో సహా ఎందరో మహా నాయకులకు కంటగింపు అయనవాడు స్వామి శ్రద్ధానంద. 1919 డిసెంబరు చివరిలో చరిత్రాత్మకమైన అమృత్‌సర్ కాంగ్రెస్ మహాసభలో అయనే పై మాటలు అన్నాడు.

అసలు అమృత్‌సర్ కాంగ్రెస్ జరిగిందే స్వామి శ్రద్ధానంద పూనిక వల్ల. ఆ ఏటి మహాసభను అక్కడ జరపాలని ముందు నిశ్చయమైంది. బ్రిటిషు ప్రభుత్వం మార్షల్ లా విధించి పంజాబ్‌ను చెరబట్టాక కాంగ్రెసు నాయకులకు కాళ్లు చల్లబడ్డాయి. తెల్లదొర తనం పైశాచికంగా పేట్రేగి జలియన్ వాలాబాగ్‌లో వెయ్యిమందికి పైగా అమాయ కులను ఊచకోత కోసిన ఘోర దురంతం అమృత్‌సర్‌లోనే జరిగింది. మళ్లీ అక్కడే కాంగ్రెసు మహాసభలను పెడతామంటే గొడవలు, సమస్యలు ఎన్ని వస్తాయోనని కాంగ్రెసు పెద్దలు భయపడ్డారు. పంజాబ్ వెలుపల ఇంకో చోటికి కార్యక్రమాన్ని మార్చుకోవాలని తలిచి, ప్రత్యామ్నాయం ఎక్కడైతే బాగుంటుందా అని వారు మల్లగుల్లాలు పడుతున్న సమయాన, ముందు అనుకున్న ప్రకారం మృత్‌సర్‌లోనే జరిపి తీరాలని పట్టుబట్టినవాడు శ్రద్ధానంద. సర్కారు సమ్మతిస్తుందా, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉంటాయా... అని మోతీలాల్ నెహ్రూ వంటి అగ్రనాయకులు అనుమానించగా, అవన్నీ నేను చూసు కుంటానని స్వామీజీ భరోసా ఇచ్చాడు. మార్షల్ లా మూలంగా పంజాబ్ ప్రజల ధైర్యం అసలే సన్నగిల్లింది. పర్యవసానాలకు వెరిచి సభాస్థలాన్ని పంజాబ్ బయటికి మార్చుకుంటే మొత్తం రాజకీయ ఉద్యమం చచ్చుబడుతుందని గట్టిగా వాదించి, 1919 జూన్ 8న అలహాబాద్ సమావేశంలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీని ఒప్పించాడు.

దేశమంతటి నుంచి ఎన్నో వేల మంది ప్రతినిధులు హాజరయ్యే కాంగ్రెసు మహాసభలను నిర్వహించడం మామూలు రోజుల్లోనే అంగబలం, అర్థబలం సమృద్ధిగా ఉన్న వారికే కష్టం. పంజాబ్ మొత్తం ఒక పెద్ద జైలులా మారి, మార్షల్ లా నరకంలో జనజీవనం యమయాతనలు పడుతున్న స్థితిలో అలాంటి మహాసభలను దాదాపు ఒంటిచేత్తో నిభాయించడమంటేనో?

స్వామిజీ భారమంతా తనపైన వేసుకుని అమృత్‌సర్‌కు తిరిగి వెళ్లేసరికి సి.ఐ.డి.లకు ఉప్పందింది. అసలే పరిస్థితులు బాగా లేనప్పుడు కాంగ్రెస్ సభలు కూడా పెట్టి బయటి రాష్ట్రాల నుంచి వేల మందిని సమీకరిస్తే శాంతికి భంగం కలుగుతుందని, రాజద్రోహ కార్యకలాపాలు పెచ్చుమీరు తాయని కొంతమంది పుర ప్రముఖుల పేరు మీద సర్కారీ ఏజంట్లు ఒక కరపత్రం వేయించారు. వాకబు చేస్తే అది బనాయింపు వ్యవహారమని తేలింది. దానితో తమకు సంబంధం లేదని, ఆ ప్రముఖులలోనే కొందరిచేత చెప్పించి, మరి కొందరు పెద్ద

వేదం తెలుసుకోవడం ద్వారా సమస్యలు తొలగిపోతాయని అన్నారు. దేశాన్ని ముస్లిం రాజులు పరిపాలిస్తున్న రోజుల్లో హిందూ దేశాన్ని ఇస్లామిక్ దేశంగా రూపొందించ డానికి జరుగుతున్న కుట్రలను తిప్పికొట్ట డానికి దేశంలో ఆర్యసమాజ్ ఆవిర్భ వించిందని జంట నగరాల ఆర్య సమాజ్ అధ్యక్షుడు విఠల్ ఆర్య తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్యసమాజ్ ప్రధాన కార్యదర్శి హరికిషన్ వేద, సికిందరాబాద్ శాఖ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మరిపల్లి పండరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వసుధ, అరవింద్‌శాస్త్రి ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు.

పూర్తి హర్తాళ్ మార్చి 30నే జరిపేశాము కదా అని ఢిల్లీవాసులు ఊరుకోలేదు. మిగతా దేశంతోబాటు 1919 ఏప్రిల్ 6న కూడా వారు పట్టుపట్టి హర్తాళ్ చేశారు. దుకాణాలన్నీ స్వచ్ఛందంగా బంద్ అయ్యాయి. జనజీవితం స్తంభించింది.

ఆ రోజు ఉదయమే ఫతేపూరి మసీదులో వేల మంది గమికూడారు. మార్చి 30 కాల్పుల్లో మరణించిన వారి ఆత్మశాంతికి శ్రద్ధానంద స్వామి అందరి కోరిక మీద ప్రార్థనలు నిర్వహించాడు. మధ్యాహ్నం ఎడ్వర్డు పార్కులో ఇరవై వేల మందితో సభ. సాయంత్రం దర్యాగంజ్‌లో బ్రహ్మాండమైన బహిరంగసభ. లక్ష మందికి పైగా దానికి హాజరయ్యారు. అదిగాక ఎనిమిది చోట్ల కిక్కిరిసిన సభలు. ఢిల్లీ నగరమంతా బ్రిటిష్ దమననీతిపై పిడికిలి బిగించింది. అందరి లోనూ జాతీయ భావం, పోరాట దీక్ష ఉరకలు వేస్తున్నాయి. అందరికీ స్ఫూర్తి నిచ్చినవాడు మహాత్మాగాంధి.

మనుషులను కూడా జోడించి – మహాసభలను సమర్థిస్తూ శ్రద్ధానంద పోటీ కరపత్రం వేయించాడు. ఎక్కడెక్కడి వారినీ కలిసి, నచ్చచెప్పి, ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పరచగలిగాడు. కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, కష్టం మీద ఒక ఉపాధ్యక్షుడు దొరికారు. కాని ఆహ్వాన సంఘం అధ్యక్షుడుగా ఉండటానికి మాత్రం ఎవరికీ ధైర్యం చాలలేదు. కొంతకాలం కిందటి వరకూ జాతీయోద్యమంలో, కాంగ్రెసు కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్న పెద్ద తలకాయలు కూడా డయ్యర్ దెబ్బకు హడలిపోయారు. మా వల్ల కాదు అని చేతులెత్తేసి చివరికి అందరూ ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా మీరే ఉండాలని శ్రద్ధానందను బలవంతపెట్టారు.

కాంగ్‌డీ గురుకులాన్ని కష్టపడి ఒక గాడిన పెట్టాక మున్షీరాం సన్యసించి, శ్రద్ధానందగా రూపాంతరం చెందింది శేష జీవితాన్ని ధర్మానికి, దైవానికి అంకితం చేయాలన్న వైరాగ్యంతోనే తప్ప లౌకిక లంపటాల్లో మునిగి తేలాలని కాదు. గాంధీగారి స్ఫూర్తితో సత్యాగ్రహ ప్రతిజ్ఞ చేసి, ఢిల్లీ హర్తాళ్‌లో చురుకుగా పాల్గొన్నప్పుడూ ఆయనకు ఏ రాజకీయ సంస్థలోనూ ఏ బాధ్యతా లేదు. మోతీలాల్ నెహ్రూ, మదన్‌మోహన్ మాలవీయ వంటి కాంగ్రెసు అగ్రనాయకులు ఆయనను ముఖ్య విషయాలలో సంప్రదించింది కూడా వ్యక్తిగత హోదాలోనే; ఆయన విశిష్ట వ్యక్తిత్వాన్ని గౌరవించే! ఆ ఏటి కాంగ్రెసు మహాసభలను అమృత్‌సర్‌లోనే జరిపి తీరాలని స్వామీజీ పట్టుబట్టింది దేశ ప్రయోజనాల దృష్టితోనే. పైవాళ్లు ఒప్పుకుంటే స్థానికులను ఉత్సాహపరచి, తానూ వెనక ఉండి చేయగలిగిన సాయం చేయవచ్చునన్న ఉద్దేశంతోటే.

అలాంటిది – ఆలిండియా కాంగ్రెసు మహాసభల ఆహ్వాన సంఘానికి అధ్యక్షుడిగా ఉండటమంటే కాంగ్రెసులోకి రాజకీయాల లోకి నేరుగా ప్రవేశించినట్టే. ఆ రకమైన లంపటం ఒక సన్యాసికి, అతడు ఎంచుకున్న అధ్యాత్మిక మార్గానికి ప్రతిబంధకం కాదా? అలాగని – బాధ్యత తీసుకోకుండా తానూ చేతులెత్తేస్తే మొత్తం జతీయోద్యమవే నీరుకారిపోదా? జాతి ప్రయోజనాలు దెబ్బతినవా? వాటిని పట్టించుకోవలసిన విధి సన్యాసికి ఉండదా? మరి ఏమి చేయాలి?

ఎటూ తేల్చుకోలేక గుంజాటన పడుతున్న స్థితిలో ఎవరిని సలహా అడగాలా అని ఆలోచిస్తే శ్రద్ధానందకు గాంధీగారు గుర్తుకొచ్చారు. చక్కగా నడుస్తున్న సత్యాగ్రహాన్ని ఉన్నట్టుండి ఆపేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి, సత్యాగ్రహన్ని సభకు రాజీనామా చేసినా మహాత్ముడంటే స్వామికి ఎనలేని గౌరవభావం ఉంది. 'ఇదీ పరిస్థితి. నన్ను ఏమి చేయమంటారు?' అని ఆయన జాబు రాయగానే గాంధీజీ నుంచి జవాబు వచ్చింది. 'ధర్మం కోసం చేసే అధ్యాత్మిక సాధనలో ఇదీ ఒక భాగం అనుకుని రిసెప్షన్ కమిటీ ఛైర్మన్ బాధ్యత తప్పక స్వీకరించండి' అని.

సరిగ్గా అదే సమయంలో అమృత్‌సర్‌లో మార్షల్ లా కోర్టులు మరణశిక్షనో, ద్వీపాంతర వాస శిక్షనో విధించిన జాతీయవాదుల భార్యలు కలిసి గుంపుగా స్వామీజీ దగ్గరికి వచ్చారు. 'మా భర్తలు దేశంకోసం జీవితాలను అర్పించారు. వారి గురించి మాకు చింతలేదు. కాని వారు ఏ లక్ష్యం కోసం బలిపీఠమెక్కారో అది నెరవేరాలంటే మీరు దగ్గరుండి జాతీయ మహాసభలను జరిపించటం అవసరం. దయచేసి అంగీకరించండి' అని ఆ వీర వనితలు కోరారు. మార్షల్ లా కోర్టులో నిష్కారణంగా ఉరిశిక్ష పడిన కొందరు జాతీయవాదులు తమ శిక్షను తగ్గించమని ప్రభుత్వానికి అర్జీ పెట్టి ప్రార్థించటానికైతే నిరాకరించారు. మా ప్రాణం పోయినా ఫరవాలేదు. స్వామీజీని మాత్రం ఈ ఊళ్లోనే తెల్లవాళ్లు తెల్లబోయేంత ఘనంగా కాంగ్రెసు సభలను జరిపించమనండి. అదే మా చివరి కోరిక – అని వారు కబురు పంపారు.

దాంతో స్వామి స్థిర నిర్ణయానికి వచ్చాడు. కాంగ్రెసులో ప్రాథమిక సభ్యుడు కూడా కాకుండానే కాంగ్రెసు జాతీయ మహాసభలకు ఆహ్వాన సంఘ అధ్యక్షుడయ్యాడు. అక్కడితో అయిపోలేదు. సమస్యలు అప్పుడే మొదలయ్యాయి.

**ఊరి బావిలో పంచములు చేద వేయటానికి వీలు లేదు. పై కులాలవారు వాడే పాత్రలను, గ్లాసులను తాకితే తప్పు. వారి సరసన కూచోబోతే నేరం. వారి పిల్లలు చదివే పాఠశాలల్లో అస్పృశ్యుల పిల్లలకు అనుమతి లేదు. వీరి గాలి సోకితేనే మైల పడినట్టు వారు గంగవెర్రులెత్తుతారు.**

మహాసభలకు బెంగాల్, మద్రాస్, బొంబాయి ప్రెసిడెన్సీల నుంచి వేల మంది ప్రతినిధులు రానున్నారు. ఎముకలు కొరికే ఉత్తరాది చలిలో వారు గుడారాల్లో వీండలేరు. వారి బసకు పక్కా భవనాలు తప్పనిసరి. ఊళ్లో అఖాడాలు, ధర్మశాలలు, పాఠశాలలు చాలానే ఉన్నాయి. కాని ఎవరిని అడిగినా కాంగ్రెస్ డెలిగేట్ల బసకు చోటు ఇచ్చేందుకు నిరాకరించారు. సానుభూతి లేక కాదు. జాతీయ వాదులకు అశ్రయమిస్తే తెల్ల రాకాసులు ఎక్కడ తమను కాల్చుకు తింటారోనని వారి భయం. దాంతో ఊరి బయట మహాసభల కోసం మాట్లాడుకున్న వ్యవసాయ భూమి అవరణలోనే డెలిగేట్ల బసకూ ఏర్పాట్లు చేయాలని తలపెట్టారు. కంట్రాక్టరు ఇరవై రోజుల ముందే పని మొదలెట్టాడు. వారంరోజులు పని నడిచిందో లేదో కుండపోతగా వాన. తీసిన గోతులన్నీ వర్షపు నీటితో నిండిపోయాయి. మోటార్లను తెచ్చి నీరు తోడిపోయించగానే మళ్లీ జడివాన.

నానా తిప్పలు పడి గుడారాలు, వేదికలు, వంటశాలలు బసకు ఏర్పాట్లు చేసేసరికి తాతలు దిగొచ్చారు. స్పెషల్ రైళ్లలో డెలిగేట్లు రావటం మొదలెట్టి, విడిదిలో సామాన్లు సర్దుకున్నారో లేదో మళ్లీ ఆకాశం చిల్లులు పడ్డట్టు కుంభవృష్టి. గుడారాల నిండా మోకాళ్ల లోతునీళ్లు. అప్పటికప్పుడు ఇంతమందినీ ఎక్కడికి తరలించాలి? మరి కొన్ని గంటల్లో రాబోతున్న రైళ్లలో దిగబోతున్న ఇంకొన్ని వేల మందిని ఎక్కడ తలదాచుకోమనాలి?

అది ఊహించని ఉపద్రవం. గట్టెక్కడం ఎలాగో దిక్కుతోచక స్వామీజీ తబ్బిబ్బు అవుతున్న సమయాన అమృత్‌సర్ పౌరులు అద్భుతంగా స్పందించారు. వానలో తడిసి ముద్దయి కారులో స్వామి పట్నంలోకి బయలుదేరబోతుండగా దేవుడు పంపినట్టు ఓ పెద్ద మనిషి ఆయనను ఆపి, 'మా ఇంట్లో యాభై మందిని ఉంచుకోగలను. నాలాగా బయటి డెలిగేట్లకు ఆతిథ్యం ఇవ్వటానికి తీంకా చాలామంది సిద్ధంగా ఉన్నారు' అని చెప్పాడు. 'అంతకంటేనా?'న్తీ ధన్యవాదాలు చెప్పి వెంటనే అగంతకుడి వెంట వీలైనంత మంది ప్రతినిధులను స్వామి పంపించాడు. ఊళ్లోకి వెళ్లి వీధులన్నీ తిరిగి, ముందుకొచ్చిన వారినల్లా సభా ప్రాంగణానికి ఉరికించి,

**మేనేజరు ఉపాధ్యాయులను బలవంత పెట్టి మర్నాడు దళిత విద్యార్థులనూ అందరి తోబాటు క్లాసులో కూచోబెట్టించాడు. ఏం లాభం? మధ్యాహ్నానికల్లా సగం మంది పిల్లలు ఏదో మిష మీద క్లాసు ఎగ్గొట్టారు. మరసటి రోజు బెంచీలన్నీ ఖాళీ. హెడ్మాస్టరు, ఒక ఉపాధ్యాయుడు మినహా అధ్యాపక సిబ్బందీ జాడ లేరు.**

టాంగాలను, మోటారు వాహనాలను దొరికిన కాడికి సమీకరించి డెలిగేట్లకు హుటాహుటిన ఇళ్లలో ఆశ్రయం కల్పించాడు.

ఈ ఘటనా క్రమాన్నిబట్టే అమృత్‌సర్ వాసులు కాంగ్రెసు మహాసభలకు ఎంత ప్రాధాన్యం ఇచ్చారో తెలుస్తుంది. తమకు పడ్డ శిక్షలను తగ్గించుకోవటం కంటే మహాసభలు అనుకున్న ప్రకారం జరగటం ముఖ్యమని ఖైదీలు తలచారంటేనే... తెల్ల సర్కారు తమపై ఆగ్రహిస్తుందని తెలిసి కూడా వేలాది డెలిగేట్లను రాత్రికి రాత్రి స్థానిక ప్రజలు తమ ఇళ్లలో పెట్టుకున్నారంటేనే పంజాబ్‌లో ఘోర దురంతాలకు గురి అయిన సాధారణ ప్రజలు కాంగ్రెసు మీద, దాన్ని నడిపించే మహాత్ముడి మీద ఎన్ని ఆశలు పెట్టుకున్నారో అర్థమవుతుంది.

తీరా జరిగిందేమిటి? హంటర్ కమిషను విచారణలో ప్రజల పక్షాన కాంగ్రెసు పాల్గొనరాదన్న తన మాటను కాంగ్రెసు నాయకులు మన్నించలేదని అలిగి గాంధీగారు అమృత్‌సర్ కాంగ్రెసు సభల్లో అడుగుపెట్టను పొమ్మని మొండికేశారు. ఆయన అన్నదాని కల్లా తల ఊచి, ప్రసన్నం చేసుకోవడానికి కాంగ్రెసు నేతలు నానాపాట్లు పడ్డారు. ఆ తరవాతైనా పంజాబ్‌లో అమానుష హత్యాకాండను, ప్రజలపై సర్కారీ ఘాతుకాలను ఖండించటానికి అఖిల భారత కాంగ్రెసు మహాసభకు గొంతు పెగలలేదు. అంతకు ముందు సంవత్సరం బొంబాయి. ఢిల్లీ సభల్లో మాంటేగు – చెమ్స్‌ఫర్డ్ బూటకపు సంస్కరణలను కాంగ్రెసు సంస్థ నిష్కర్షగా ఖండించింది. అమృత్‌సర్ సభల నాటికి ఆ సంస్కరణలకు కర్కశమైన చట్టరూపం కూడా సిద్ధించింది. అప్పటిదాకా అనుసరిస్తున్న కాంగ్రెసు విధానం ప్రకారమే సంస్కరణ శాసనాన్ని గర్హిస్తూ దేశబంధు చిత్తరంజన్‌దాస్ తీర్మానం ప్రవేశపెడితే మహాత్ముడు అది ససేమిరా కుదరదన్నాడు. బ్రిటిషు సర్కారు వారి నిజాయితీకి, ప్రజలకు మేలు చేయాలన్న చిత్తశుద్ధికి ఆ చట్టం గొప్ప నిదర్శనమని వాదించి, తన పలుకుబడినంతా వెచ్చించి, కాంగ్రెసు చేత శీర్షాసనం వేయించి, ప్రజాకంటక దుష్ట ప్రభుత్వానికి స్నేహహస్తం అందింపజేశాడు.

తమ మీద ప్రజలు పెట్టుకున్న గంపెడాశలను ఇంత గొప్పగా నీరుగార్చారు. ప్రజాపక్షాన నిలిచి బ్రిటిషు ప్రభుత్వ రాక్షసత్వాన్ని ఎదిరించడానికి చేతులు రాలేదు. సరే ! ఆహ్వాన సంఘం అధ్యక్షుడి స్వాగతోపన్యాసంలో శ్రద్ధానంద నొక్కి చెప్పిన దళిత జనోద్ధరణకైనా బాపూజీ సహకరించాడా? కాంగ్రెసు మహా సంస్థ కలిసి వచ్చిందా?

# బార్డోలీ బండారం

**స్వతంత్ర భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 65 ఏళ్లు దాటినా నేటికీ అంటరానితనం పూర్తిగా మటుమాయమైందని చెప్పడానికి వీల్లేదు. దేశంలో ఏదో ఒక మూల దళితులపై ఏదో ఒక విధంగా దారుణ కుల వివక్ష అడపాదడపా మోర చాస్తూనే ఉంది. రాజ్యాంగ రక్షణలు, చట్టపరమైన కట్టుదిట్టాలు ఉంటేనే ఇలా ఉన్నప్పుడు, అనేవీ లేని కాలంలో పరిస్థితి ఎలా ఉండేదో ఊహించవచ్చు.**

ఊరి బావిలో పంచములు చేద వేయటానికి వీలు లేదు. పై కులాలవారు వాడే పాత్రలను, గ్లాసులను తాకితే తప్పు. వారి సరసన కూచోబోతే నేరం. వారి పిల్లలు చదివే పాఠశాలల్లో అస్పృశ్యుల పిల్లలకు అనుమతి లేదు. వీరి గాలి సోకితేనే మైల పడినట్టు వారు గంగవెర్రులెత్తుతారు.

మానవత్వాన్ని మంటగలిపే అంటరానితనమంటో శ్రద్ధానందకు మొదటి నుంచి వొళ్లు మంట. స్వామి దయానంద సరస్వతి చూపిన దారిలో తోటి ఆర్య సామాజికులతోబాటు ఆయన ఆ దురాచారానికి వ్యతిరేకంగా చిరకాలం నుంచీ పోరాడుతున్నాడు. అమృత్‌సర్ కాంగ్రెస్ ఆహ్వాన సంఘ అధ్యక్షుడిగా ఇచ్చిన స్వాగతోపన్యాసంలో చాలామందికి రుచించదని తెలిసి కూడా అస్పృశ్యతపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాడు. గాంధీ మహాత్ముడు సైతం ఆ సామాజిక చెడుగును గట్టిగా గర్హించి, అస్పృశ్యతను పాటించేవారికి, సమర్థించే వారికి సత్యాగ్రహంలో పాల్గొనే అర్హత ఉండదని ప్రకటించాక కనీసం కాంగ్రెసు వాదుల వైఖరిలో మంచి మార్పు వస్తుందని ఆయన ఆశించాడు. జాతీయోద్యమానికి చోదకశక్తి అయిన కాంగ్రెస్ మహా సంస్థే నడుము బిగించినపుడు, దాని సహాయ సహకారాలతో దళితులకు సామాజిక న్యాయాన్ని సాధించటం సుకరమవుతుందని విశ్వసించాడు. అది ఒట్టి భ్రమ అని కొద్దికాలానికే తెలుసుకున్నాడు... ఎరీక ఆశాభంగాల తరవాత.

తాను చెప్పినట్టు చేస్తే చాలు సంవత్సరం తరక్కుండా స్వరాజ్యం ఉరుకుకుంటూ వచ్చి ఒళ్లో వాలుతుందని మహాత్ముడు పెట్టిన గడవీవు మరో నాలుగు నెలల్లో ముగుస్తుందనగా... అస్పృశ్యత నిర్మూలన కార్యక్రమానికి అత్యవసరంగా కావలసి వచ్చిన నిధులను ఢిల్లీ కాంగ్రెసు కమిటీ వారిని అడిగి పుచ్చుకునే ఉద్దేశంతో 1921 ఆగష్టులో స్వామి శ్రద్ధానంద చాలాకాలం తరవాత ఢిల్లీకి తిరిగి వెళ్లాడు. అక్కడి పరిస్థితి చూసి తెల్లబోయాడు.

రెండేళ్ల కింద రౌలత్ బిల్లులకు వ్యతిరేకంగా ఆయన నడిపిన సత్యాగ్రహంలో ఉత్సాహంగా దళితులు ఇప్పుడు కాంగ్రెసు పేరు చెబితేనే మండిపడుతున్నారు. అప్పట్లో హిందూ – ముస్లిం ఐక్యతను మనసారా బలపరచిన పంచములే ఇప్పుడు హిందూ కుల వర్గాలన్నా, మహమ్మదీయులన్నా భగభగలాడుతున్నారు. ఎందుకిలా అని శ్రద్ధానంద ఢిల్లీ, ఆగ్రా చమార్ కుల పెద్దలను పిలిచి వాకబు చేశారు. వారి చెప్పింది ఇది:

ఢిల్లీ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి ఈ మధ్య వాళ్లను పిలిపించాడట. మీ వాళ్లందరిచేతా నాలుగణాల చందా కట్టించి కాంగ్రెసులో చేర్పించండి – అన్నాడట. 'ముందు మా సమస్యలు తీర్చండి. మమ్మల్ని బావుల్లో నీళ్లు తోడుకోనివ్వటం లేదు. మమ్మల్ని మనుషుల్లా చూడటమే లేదు. ఆ సంగతి తేలకుండా మేము మీ వెంట రాలేము' అని దళిత పెద్దలు అన్నారట. 'ముందు స్వరాజ్యం రానివ్వండి. ఆ తర్వాత మీ సమస్యలు ఆలోచిస్తాం' అని నేతాశ్రీలు చెప్పారట. 'శతాబ్దాలుగా మేము పడుతున్న అగచాట్లనేమో మీరు పట్టించుకోరు. స్వరాజ్యం లడ్డూ మాత్రం వెంటనే మీ నోట్లో పడాలా? ఏమి మాట్లాడుతున్నారయ్యా మీరు?' అని వీరు మొగం మీదే దులిపేసి, అప్పటి నుంచి కాంగ్రెసుకు దూరంగా ఉంటున్నారట.

అంతా తనకు తెలిసిన వాళ్లే కనుక శ్రద్ధానంద వెంటనే స్థానిక కాంగ్రెసు నాయకులను పిలిచి మాట్లాడాడు. 'స్వరాజ్యం కంటే అస్పృశ్యత నిర్మూలన ముఖ్యం అని గాంధీగారే చెబుతున్నప్పుడు స్వరాజ్యం

వచ్చేదాకా అంటరానితనాన్ని పట్టించుకోము అని మీరెలా అన్నారు - అని గట్టిగా నిలదీశాడు. ఆయన మీద గౌరవంతో హిందూ కులీనులు కాస్త మెత్తబడ్డారు. కాని ముస్లిం నాయకులు ససేమిరా కుదరదని మొండికేశారు. వారికి ఏ విధంగానూ నచ్చచెప్పలేక విసిగి, చివరికి మహాత్ముడికే (1921 సెప్టెంబరు 9న) స్వామి ఇలా ఉత్తరం రాశాడు:

*"ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నుంచి అస్పృశ్యత నివారణ కార్యాలకు ధన సహాయం పొందలిచినట్టు మీకు లాహోర్ నుంచి నేను తంతి ఇచ్చాను. కాని ఇక్కడికి వచ్చి చూశాక కాంగ్రెసు ద్వారా దళిత జనోద్ధరణ అయ్యే పనికాదు అనిపించింది.*

*"ఢిల్లీ, ఆగ్రా చమార్‌లు కోరేదల్లా ఒక్కటే. హిందువులు, ముసల్మాన్లు వాడుకునే బావుల నుంచి వారినీ నీరు తోడుకోనివ్వాలి. ఆకుల్లో, దొనెల్లో కాకుండా అందరిలాగే వారినీ చలివేంద్రాల్లో, హోటళ్లలో మామూలుగా నీళ్లు తాగినివ్వాలి. ఈ మాత్రం కూడా కాంగ్రెసు కమిటీకి శక్తికి మించిన పని అయింది. ఉమ్మడి బావులను దళితులు ఉపయోగించుకోవడానికి ఒకవేళ హిందువులు సరే అన్నా తాము మాత్రం బలవంతంగానైనా వారిని అడ్డగిస్తామని మహమ్మదీయులు తెగేసి చెబుతున్నారు. ఎందువల్ల-అంటే చమార్లు చచ్చిన గొడ్ల మాంసం తింటారు కనుక - అని అంటున్నారు.*

*"ఈ చమార్లలో ఏ రకమైన మాంసం తిననివాళ్లు వేల సంఖ్యలో ఉన్నారు. కొద్దిమంది చచ్చిన పశువుల మాంసం తింటున్న మాట నిజమే. వారి చేత కూడా ఈ చండాలపు అలవాటును మాన్పించటానికి ఆర్య సమాజికులు ప్రయత్నిస్తున్నారు. అయినా - ణాకు తెలియక అడుగుతాను. హిందువులు, ముస్లింలు మాత్రం పశువులు బతికుండగానే వాటి మాంసంతింటున్నారా? మరణించిన పశువుల మాంసాన్ని వారు మాత్రం ఆరగించటం లేదా?*

*"12 నెలల్లో స్వరాజ్యాం రావటానికి నాగపూర్‌లో మీరు పెట్టిన షరతుల్లో దళిత వర్గాలకు సమాన హక్కులు ఇవ్వాలన్నదీ ఒకటి కదా? మరి మనవాళ్లు చేస్తున్న దేమిటి? ఆరున్నర కోట్ల మంది అంటరాని సోదరులను మనతో కలుపుకోకుండా సాధించే స్వరాజ్యం భారత జాతికి ఎటువంటి గర్వకారణమో నాకు బోధపడటం లేదు. ఈ పరిస్థితుల్లో కాంగరెసు కమిటీ నుంచి ధన సహాయం నేను ఆపేక్షించలేను. నాకు ఉన్నంతలోనే నా చేతనైన దానిని నేను చేయదలిచాను"*

**[*Inside Congress, Swami Shraddhanand,* pp.134-135]**

ఈ ఉత్తరం రాసిన రెండు నెలలకు (1921 నవంబర్ 3,4 తేదీల్లో) ఢిల్లీలో ఎ.ఐ.సి.సి. కొలువు తీరింది. సామూహిక శాసనోల్లంఘన ఉద్యమం చేపట్టటానికి నిర్దిష్ట నిబంధనలను రూపొందించింది. ఉద్యమానికి ఎంచుకున్న ప్రాంతంలో అస్పృశ్యతను నూటికి నూరుపాళ్లు నిర్మాలించాలన్నది వాటిలో ముఖ్యమైనది. ఆ మహాసభలో శ్రద్ధానంద కూడా వేదిక మీద ఉన్నాడు. "పోనీలే! ఇప్పటికైనా కాంగ్రెసు అస్పృశ్యత నిర్మూనకు అత్యధిక ప్రాముఖ్యం ఇస్తూ విధాన నిర్ణయం చేసింది. మన ఉత్తరం ప్రభావంవల్లే కావచ్చు గాంధీజీ పట్టుబట్టి కాంరగెసు చేత ఈ తీర్మానం చేయించాడు. ఇకనైనా పరిస్థితి బాగుపడుతుందేమో! కాంగ్రెసు వారి వైఖరి మారుతుందేమో చూద్దాం" అనుకున్నాడు.

ఢిల్లీ ఏఐసిసిలో మహాత్ముడు ఇంకో కట్టడి కూడా చేశాడు. అంతా మీ మీద వదిలేస్తే మీరు ఏమి చేస్తారో ఏమో! సత్యాగ్రహ విద్య నా ఒక్కడికే బాగా తెలుసాయె! అందుకని నన్ను చూసి నేర్చుకోండి. సత్యాగ్రహానికి ప్రయోగశాలలా ముందు నేను బార్డోలీ తాలూకాను తయారుచేస్తాను. నేను దగ్గరుండి అన్ని నియమాలూ, నిబంధనలూ కచ్చితంగా అమలు జరిపించి... కాంగ్రెసు వారికి స్వయంగా తర్ఫీదు ఇచ్చి వంక లేని విధంగా సత్యాగ్రహం నడిపిస్తాను; ఉన్నపళంగా స్వరాజ్యాం సాధిస్తాను-అని అనుచరులకు బోధించాడు.

సత్యాగ్రహ శాస్త్రకారుడే స్వయానా బరిలోకి దిగి శ్రేణులను నడిపిస్తే అంతకంటే కావలసింది ఏముంది? కార్యక్షేత్రంగా ఆయన ఎంచుకున్న బార్డోలీ తాలూకాలో అయినా సత్యాగ్రహానికి ముందస్తు షరతుగా అంటరానితనం నూటికి నూరు శాతం నిర్మూలన అయితే దళిత జనోద్ధరణ దిశలో పెద్ద అడుగు ముందుకు పడినట్టేకదా? - అని శ్రద్ధానంద లాంటి జాతీయ వాదులు సంతోషించారు.

గాంధీగారు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, అన్నీ తాను దగ్గరుండి చూసుకుంటూ అస్పృశ్యత నూరు శాతం నిర్మూలన లాంటి షరతులను జయప్రదంగా నెరవేర్చి, చారిత్రాత్మక సత్యాగ్రహానికి బార్డోలీ తాలూకాను సర్వసన్నద్ధం చేస్తున్నారంటూ ప్రచార సాధనాలు తాషామర్పాలు వోగినస్తా దేశమంతటా అమితాసక్తిని రేకెత్తిస్తున్న సమయంలో అదే పుణ్యస్థలిలో అడుగుపెట్టే భాగ్యం శ్రద్ధానందకు కలిగింది. ఆ ప్రాంతంలో ఒక ప్రైవేటు స్కూలు ఉంది. నిర్వాహకులు దాని గురుకుల పాఠశాలగా మార్చి అభివృద్ధి చేయాలనుకున్నారు. గురుకుల విద్యాసంస్థల స్థాపనకు ఆధునిక కాలంలో ఆద్యుడనదగ్గ స్వామి శ్రద్ధానందను ప్రారంభోత్సవానికి సాదరంగా ఆహ్వానించారు. ఆయన వెళ్లాడు. తరవాత ఏమైందీ ఆయనే చెబుతాడు వినండి:

*"టాంగాలో నేను అక్కడికి వెళ్లేసరికే మహాత్మాగాంధీగారి నమ్మినబంట్లు పాఠశాలను గురుకులంగా మార్చనీయవద్దని యాజమాన్యం మీద గట్టి ఒత్తిడి తెచ్చారు. పేరుకు జాతీయ పాఠశాలే. అయినా మామూలు గవర్నమెంటు స్కూళ్లకూ, దానికీ బోధనాంశాల్లో గాని, క్రమశిక్షణలో గానీ తేడా లేదు. అక్కడ చేరిన జనాన్ని ఉద్దేశించి మాట్లాడమని నన్ను కోరారు.*

*ఆ స్కూల్లో పిల్లలకి భోజనం కూడా పెడతారు. పాఠశాలలోకీ, భోజనశాలలోకీ 'అస్పృశ్యులు' అనబడేవాళ్లను రానిస్తున్నారా - అని నేను అడిగాను. అక్కడివారు నీళ్ల నమిలారు. భోజనశాలలోకి ఏ అస్పృశ్యుడినీ అడుగే పెట్టనివ్వరట. పాఠశాలలో చదువుకోవడానికైతే ముగ్గురు అస్పృశ్యులు వస్తున్నారట. కాని వారు బయట వరండాలో కూచోవలసిందే తప్ప మిగతా విద్యార్థులతో కలిసి తరగతి గదిలో కూచోనివ్వరట.*

*నా ఉపన్యాసంలో నేను పాఠశాల యాజమాన్యాన్ని చడామడా కడిగేశాను. జాతికి చెందిన ప్రతి పిల్లవాడికీ స్వేచ్ఛగా ప్రవేశం కల్పించలేనప్పుడు మీది 'జాతీయ' పాఠశాల అని చెప్పుకోకండి అని మందలించాను. నా మాటలు బాగానే*

*పనిచేశాయి. మేనేజరు ఉపాధ్యాయులను బలవంతపెట్టి మర్నాడు దళిత విద్యార్థులనూ అందరితోబాటు క్లాసులో కూచోబెట్టించాడు. ఏం లాభం? మధ్యాహ్నానికల్లా సగం మంది పిల్లలు ఏదో మిష మీద క్లాసు ఎగ్గొట్టారు. మరుసటి రోజు బెంచీలన్నీ ఖాళీ. హెడ్మాస్టరు, ఒక ఉపాధ్యాయుడు మినహా అధ్యాపక సిబ్బంది జాడ లేరు. బార్డోలీ సత్యార్గహం దారి సత్యాగ్రహానిదే. ఈ స్కూలు దారి స్కూలుదే. అందరు విద్యార్థులలాగే దళితుల పిల్లలనూ సమానంగా ఎందుకు చూడరని అడిగిన నాథుడు లేడు.*

*అక్కడి నుంచి నేను బార్డోలీకి వెళ్లాను. ఎక్కడ చూసినా ఖద్దరు అయితే బాగానే కనిపించింది. కాని అస్పృశ్యత నివారణ అంతంతమాత్రమే. నేను ప్రసంగించిన సభకు ఇతరులతో బాటు కొందరు అంటరానివాళ్లూ హాజరయ్యారు. నాకు ఆతిథ్యం ఇచ్చిన గృహస్థు కుటుంబీకులు మీటింగు నుంచి ఇంటికి వెళ్లీ వెళ్లగానే కట్టుబట్టలతో సచేల స్నానం చేశారు.*

**[*Inside Congress, Swami Shraddhanand*]**

ఇదీ గాంధీగారి సొంత ప్రయోగశాలలో అయనకు ప్రియాతిప్రియమైన హరిజనుల ప్రారబ్ధం. ఇది ఏ ఒక్క ఊళ్లోనో పొడసూపిన వైపరీత్యం కాదు. ఇంచుమించుగా దేశమంతటా కొంచెం హెచ్చుతగ్గుల్లో ఇదే పరిస్థితి.

మన పెదనందిపాడులో పన్నుల సత్యార్గహాన్ని కాంగ్రెసు నిర్దేశించిన షరతులకు కట్టుబడి ఆంధ్ర నాయకులు మొదలెట్టినప్పుడు ఏమైందో **'మన మహాత్ముడు'** గ్రంథంలో చూశాము కదా? అస్పృశ్యత నిర్మూలన, ఖద్దరు ధారణ వంటి కండిషన్లను నెరవేర్చటానికి మనవారు కాలికి బలపం కట్టుకుని ఊరూరా తిరిగి ఎంత ప్రయాసపడ్డా గాంధీగారు కడదాకా సణుగుతూనే ఉన్నారు. మీ దగ్గర అస్పృశ్యత ఇంకా నూటికి నూరుపాళ్లు పోయినట్టు లేదని నాకు అనుమానం – అంటూ తడవకో అడ్డుపుల్ల వేస్తూనే ఉన్నాడు. ఆ మహానుభావుడే నేరుగా బాధ్యత తీసుకుని, తీర్చిదిద్దానన్న బార్డోలీలోనేమో ఇదీ హరిజనుల స్థితి!

దేశానికే మోడల్ లేబరెటరీలా మహాత్ముడు చూపెట్టిన బార్డోలీలో ఆర్భాటమే తప్ప అసలు సత్యార్గహం మొదలే లేబరెటరీలా మహాత్ముడు చూపెట్టిన బార్డోలీలో ఆర్భాటమే తప్ప అసలు సత్యాగ్రహం మొదలే కాలేదు. ఎప్పుడెప్పు డంటూ దేశమంతటి నుంచీ ఒత్తిడి వచ్చాక తప్ప విసరయి 1921 డిసెంబరులో అహమ్మదాబాదు కాంగ్రెసులో శాసనోల్లంఘన మహా ఉద్యమానికి పచ్చజెండా గొప్పగా ఊపారు. పోరాటాన్ని ఎలా, ఎక్కడ, ఏ స్థాయిలో మొదలెట్టి ఎలా నడిపించాలన్న దానికి సంబంధించి సర్వాధికారాలనూ గాంధీజీకి ఇచ్చి కాంగ్రెసు సంస్థ చేతులు కడిగేసుకుంది. బార్డోలీ తాలూకాలో తన పర్యవేక్షణలో సహాయ నిరాకరణ మొదల వడమే తడవుగా భూకంపం వస్తుందని, రాజకీయ వ్యవస్థలో పెద్ద ఉత్పాతం లేచి, ప్రభుత్వమనేది స్తంభించి పోతుందనీ.. పోలీసుస్టేషన్లు, కోర్టులు, ఆఫీసులు అన్నీ ప్రజల చేతుల్లోకి వెళతాయనీ మహాత్ముడు బ్రహ్మాండమైన బిల్డప్ ఇచ్చాడు.

నిజంగా అంతటి ప్రజావిప్లవమే వస్తే ఏదో ఒక స్థాయిలో హింస అనివార్యం. ఆ సంగతి మెడ మీద తల ఉన్న ప్రతివాడికీ తెలుసు. కానీ కాంగ్రెస్ నియంత గాంధీ మాత్రం ప్రభుత్వం ఎంత రెచ్చగొట్టినప్పటికీ ప్రజల నుంచి ఇసుమంత హించ తలెత్తినా ఉద్యమం ఆపేస్తానని ముందే బెదిరించాడు. విదేశీ పాలనపై ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకున్న ఉద్రిక్త స్థితిలో యు.పి.లో గోరఖ్‌పూర్ దగ్గర చౌరీచౌరాలో 1922 ఫిబ్రవరి 4న అల్లరి మూకలు పోలీసు స్టేషనుకు నిప్పుపెట్టి 11 మంది పోలీసులను సజీవ దహనం చేశారు. అంతే! హింస జరిగింది కాబట్టి బార్డోలీ సత్యాగ్రహం జరగదు. మొత్తం సహాయ నిరాకరణ ఉద్యమాన్నీ ఇదిగో ఈ క్షణమే ఆపేస్తున్నానని మహాత్ముడు పిడుగులాంటి ప్రకటన చేశాడు.

బార్డోలీ మహా విప్లవం అలా పుట్టకుండానే గిట్టింది? మరి అస్పృశ్యత నిర్మూలనో? అది ఇంకో కథ.

## ఆరోగ్య సూక్తులు

– సంగమేశ్వర్ "సంగమ్" కవి.

తే॥ ఆకుకూరలు పండ్లను అధికముగను
నీరు చాలగా త్రాగాలి నెమ్మదిగను;
తిండి రాత్రుల యందున మెండుగాను–
తినని వారికారోగ్యంబు ఘనము గబ్బు.

ఆ॥ పగలు వుదయమరటిపండు "బంగారము"
తీరు మేలుఁజేయు తినగవలెను;
రాత్రిపూట గట్టి రామిగా కీడిడు
కనకరాసులిడిన తినగవలదు!

– పగటి పూట నిదుర; పడుచు వారలు రాత్రి
మేలు కొనుచునుండ మేలుగాదు;
పండు ముసలి వారు, పసిపిల్లలకు మేలు
కలుగజేయగలదు ఘనము గాను.

ఆ॥ పాలు పెరుగు వెన్న ఫలములన్నింటిని
తినిన కలుగు మేలు ఘనముగాను,
కల్లు సారమత్తు కలించు వాటిని
కలల గూడ చూడవలదు జనులు.

– వేడిగాను కాళ్ళు; కడుపు మెత్తగాను
మెదడు చల్లగాను ముదము తోడ
మెదలు వారికేల మేధిని మందులు?
అవసరంబులేదు ఆర్యులనిరి!

# आर्य समाज बिचकुन्दा के नए भवन का उद्‌घाटन

**सांसद बी.बी. पाटिल जी ने आर्य समाज बिचकुन्दा के नए भवन का उद्‌घाटन किया । महायज्ञ में आहुति देकर सभा प्रधान श्री विट्ठल राव जी आर्य एवं अन्य अधिकारियों के साथ पौधा लगाया । स्वामि ब्रह्मानन्दजी ने भी इस अवसर पर पौधा लगाया ।**











**१०० वर्ष प्राचीन सिकन्दराबाद की बोलारम् आर्य समाज में श्रावणी पर महायज्ञ का आयोजन कर पौधा लगवाया।**
**पौधा लगाते हुए डॉ. टी.वी. नारायणजी सभा उपप्रधान, पौधा लगाते हुए श्री आचार्य आनन्दप्रकाश जी**
**पौधा लगाते श्री आचार्य भवभूतिजी एवं आचार्या नीरजा देवी तथा आर्य समाज के अधिकारीगण एवं प्रमुख कार्यकर्ता।**










सभा में आचार्य आनन्द प्रकाश द्वारा रचित संस्कृत शब्द संपदा का लोकार्पण किया गया।

నమస్తే బాన్సువాడ

శుక్రవారం 11 సెప్టెంబర్ 2015

तेलंगाना राज्य के कृषि मंत्री श्री पोचारम श्रीनिवास रेड्डी जी ने बान्सवाड़ा आर्य समाज द्वारा आयोजित श्रावण महायज्ञ में भाग लिया वर्षा के लिए उसकी महत्ता को दर्शाया तथा सभा प्रधान व अन्य अधिकारियों के साथ मिलकर पौधा लगाया। श्री धर्मवीरजी इंजीनियर पौधा लगाते हुए अन्य अधिकारियों के साथ चित्र में देखे जा सकते है।

**महिलाएं श्रद्धा से पौधा लगाते हुए**



# యజ్ఞంతో వాతావరణం శుద్ధి : మంత్రి

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: మంత్రోపదేశంతో నిర్వహించే యజ్ఞ యాగాదుల వల్ల వర్షాలు కురుస్తాయని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని ఆర్యసమాజ్ మందిరంలో నిర్వహిస్తున్న శ్రావణవేద ప్రచార సప్తాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. యజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాన్సువాడ ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో యజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తుండ వల్లే వర్షాలు కురుస్తున్నాయని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. నియమనిష్టలతో యజ్ఞం నిర్వహించి తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసేలా పూజలు నిర్వహించాలని ఆర్యసమాజ్ ప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా పంచ మహాయజ్ఞ పుస్తకాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అంతకు ముందు మంత్రి ఆర్యసమాజ్ ఆవరణలో మొక్కలు నాటారు. మంత్రిని ఆర్యసమాజ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.



యజ్ఞంలో పాల్గొన్న మంత్రి పోచారం

**ప్రజలు సుఖశాంతులతో ఉండాలి**

ప్రజలందరూ సుఖశాంతులతో ఉండేలా ఆర్యసమాజ్ ప్రతినిధులు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి కృషి చేయాలని తెలంగాణ ఆర్యసమాజ్ రాష్ట్ర అధ్యక్షులు విఠల్‌రావు ఆర్య అన్నారు. ఇంటింటా యజ్ఞ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. యజ్ఞంతో వాతావరణం శుద్ధి అయి సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు పండుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వామి బ్రహ్మానంద సరస్వతి, మాజీ ఎమ్మెల్సీ కత్తెర గంగాధర్, ఆర్యసమాజ్ అధ్యక్షులు గోజ రాజేందర్, ఉపాధ్యక్షులు శివప్రసాద్, కార్యదర్శి పడిగెల కృష్ణ, కత్తెర శ్రీనివాస్, నాయకులు ఎర్వాల కృష్ణారెడ్డి, గురువినయ్, వార్ల సురేష్, అంజిరెడ్డి, ఎజాజ్, గంగాధర్, గోపాల్‌రెడ్డి, బాబా తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఆర్యసమాజ్ : మంత్రి

బాన్సువాడ, నమస్తే తెలంగాణ : సంస్కృతి, సంప్రదాయాలు ఆర్య సమాజంలో కొల్లాగొన్నట్లు కనబడుతున్నాయని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్య సమాజ్ మందిరంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రావణీ వేద ప్రచార సప్తాహం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 1940 ముందు ప్రారంభించిన ఆర్య సమాజం తన సిద్ధాంతాలను నేటికి కొనసాగిస్తున్నారని అన్నారు. యజ్ఞాలతో వర్షాలు కురుస్తాయనడానికి బాన్సువాడలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షమే నిదర్శనమన్నారు. ఆర్య సమాజ్ చేసే కార్యక్రమాలకు ఆపదర్శి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అంతకు ముందు ఆయన ఆర్యసమాజ్ మందిర ఆవరణలో మొక్కలు నాటారు. పూర్ణాహుతి యజ్ఞంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్య క్షుడు రాజేందర్, కార్యదర్శి కృష్ణ, నాయకులు గురు నారాయణ తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్య సమాజ్ మందిరం ఆవరణలో మొక్కలు నాటుతున్న మంత్రి

**ముగిసిన వేదప్రచార సప్తాహం...**

ఈ నెల 8 నుంచి ప్రారంభమైన శ్రావణీ వేద ప్రచార సప్తాహం గురువారం ముగిసింది. కార్యక్రమంలో ధర్మప్రచారకులు, జిల్లాలోని ఆర్యసమాజ్ సభ్యులు యజ్ఞాలు, ఇంటింటా ప్రచారాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ స్వామీ బ్రహ్మానంద సరస్వతి, ఆర్య సమాజం రాష్ట్ర అధ్యక్షుడు విఠల్‌రావు ఆర్య తదితరులు పాల్గొన్నారు.

# जंगमपल्ली, जिला निजामाबाद आर्य समाज ने श्रावणी पर महायज्ञ का आयोजन कर सभा अधिकारियों से पौधा लगवाया
## महिलाओं ने श्रद्धा से महायज्ञ में आहुति दिया ।

महामंत्री हरिकिशजी वेदालंकार, उपप्रधान श्री लक्ष्मण सिंह जी ठाकुर, श्री रामचन्द्र कुमारजी उपमन्त्रि वह श्री मुरली ब्रह्मचारी जी व समाज के अधिकारि पौधा लगाता हुए ।



समाज ने इस अवसर पर लाईन्स क्लब की सहायता से वैद्य उपचार शिविर लगाया













ఆర్యసమాజ్ నారాయణపేట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న దయానంద విద్యామందిర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని సుశ్రీ నాగమ్మ గారికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించినది. 5వ సెప్టెంబరు 2015 నాడు ఢిల్లీలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతులమీదుగా ఈ గౌరవాన్ని రూ॥ 50,000/- నగదుతో బాటు అందుకున్నారు

# విద్యార్థుల్లో స్ఫూర్తినింపాలి

- పౌర విలువల పట్ల చైతన్యం కల్పించాలి
- సామాజిక దుర్నీతులను తొలగించే విద్యావిధానం అవసరం
- పరిస్థితులకు అనుగుణంగా బోధనాపద్ధతులు మారాలి
- గురుపూజోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయులకు ప్రణబ్ పిలుపు
- 338 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు జాతీయ అవార్డుల ప్రదానం



రాష్ట్రపతి ప్రణబ్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకుంటున్న నారాయణపేట దయానంద విద్యామందిర్ ఉపాధ్యాయురాలు నాగమ్మ.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: త్యాగం, సహనం, కరుణ వంటి సామాజిక విలువలపై విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాల్సిన అవసరం ఉన్నదని రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. లింగ వివక్ష, కుల, సామాజిక దుర్నీతులను తొలగించే విద్యావిధానం కావాలని అన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా శనివారం కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 338 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు జాతీయ అవార్డులు ప్రదానం చేశారు. ఒక్కొక్కరికి రజత పతకం, రూ. 50 వేల నగదు, సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షశిల, నలంద, విక్రమశిల వంటి పురాతన విద్యాసంస్థల స్ఫూర్తితో ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభకు మెరుగులు దిద్దాలని సూచించారు. 'విలువలతోపాటు విద్యార్థుల్లో స్వీయ ప్రేరణతో ఫలితాలు సాధించగలిగిన వారే స్ఫూర్తిదాయక ఉపాధ్యాయుడికి సరైన నిర్వచనం' అని ప్రణబ్ చెప్పారు. కొత్త ఆలోచనలు, విలువలు, భావాలతో శరవేగంగా మారుతున్న ప్రపంచంలో విద్యాబోధనలో నాణ్యతకు ఎంతో ప్రాధాన్యం ఉన్నదన్నారు. ప్రపంచ పరిస్థితులను అర్థం చేసుకునే విధంగా యువతను తీర్చిదిద్దాల్సిన బాధ్యత కూడా గురువులదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యాబోధనతోపాటు కొత్త అంశాలను నేర్చుకోవడంలో ఉపాధ్యాయులు సమర్థవంతమైన, సారూప్యతతో కూడిన విధానాలను రూపొందించుకోవాలని ప్రణబ్ ముఖర్జీ సూచించారు. అనునిత్యం సృజనాత్మక విధానంతో కూడిన పరిశోధనలు, ప్రయోగాలతో గురువులు తమ శక్తి సామర్థ్యాలు పునరుద్ధరించుకోవాలని హితవు చెప్పారు. బోధనా పద్ధతులను శరవేగంగా మార్చుకునేందుకు ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ) మరో మార్గమని అన్నారు. 'దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకు గురువుల నైపుణ్యాభివృద్ధికి సృజనాత్మక శిక్షణ నివ్వడం తప్పనిసరి. అందుకు అవసరమైన సంస్థాగత వసతులు కల్పించాలి' అని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మానవవనరుల అభివృద్ధిశాఖ మంత్రి స్మృతి ఇరానీ, సహాయ మంత్రులు రాంశంకర్ కథారియా, ఉపేంద్ర కుష్వాహా పాల్గొన్నారు.

**నిర్భయ ఘటనలను టీచర్లే ఆపగలరు: రాంశంకర్**

దేశంలో నిర్భయలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు ఆపలేరని, అది కేవలం టీచర్లకే సాధ్యపడుతుందని కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ సహాయ మంత్రి రాంశంకర్ కథారియా చెప్పారు.

## सभा के नए प्रकाशन




*A book on Swami Shradhanand ji and political analysis of the then period Price Rs. 150/- per copy*

*Now it is available on concessional rate. only for Rs. 100/- per copy from Arya Pratinidhi Sabha Office, Sultan Bazar, Hyderabad*



Date of Publication 2nd & 17th of every Month, Date of posting 3rd and 18th of every month

आर्य जीवन 18-09-2015 Registered-Reg. No. HD/783/2015-17 RNI.No.52990/93

# ఆర్య జీవన్

హిందీ-తెలుగు ద్విభాషా పక్ష పత్రిక

ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, D.No. 4-2-15
మహర్షి దయానంద మార్గము సుల్తాన్ బజార్, హైదరాబాద్-95,
Arya Pratinidhi Sabha AP-Telangana, Sultan Bazar, Hyderabad -95
Phone No. 040-24753827, 66758707, Fax: 040-24557946
సంపాదకులు - విఠల్‌రావు ఆర్య ప్రధాన్ సభ




## सार्वदेशिक आर्य प्रतिनिधि सभा नई दिल्ली द्वारा प्रकाशित

# चारों वेदों का सेट

## आर्य प्रतिनिधि सभा में उपलब्ध नौ जिल्दों का सेट मात्र रु. २५००/- में लागत मूल्य से भी बहुत कम दाम पर

## नौ जिल्द लगभग ८००० पन्नों का तुरन्त मंगवाएँ घर-घर बाँटे । हर आर्य समाज के पुस्कालय में एक सेट जरूर रखें ।




## सभा के नए प्रकाशन

सन्ध्या अग्नि होत्र विधि पुस्तक का हिन्दी और तेलुगु में अलग-अलग डबल कलर में सभा ने प्रकाशित करवाया हैं। हिन्दी रू. 120/-में 10 प्रति और तेलुगु पुस्तक रू. 100/- में 10 प्रति सभा कार्यालय से प्राप्त की जा सकती । अधिक संख्या में मंगवाकर याज्ञिक प्रक्रिया को व्याप्त करने में अपनी भागीदारी निभाएं । आर्य प्रतिनिधि सभा, आ.प्र.-तेलंगाना, सुल्तान बाजार, हैदराबाद । सभा के अगले प्रकाशन : संस्कार विधि हिन्दी और तेलुगु में विवरण सहित तुरन्त प्रकाशत की जा रही है । लागत मूल्य पर पाठकोंके समक्ष उपस्थित की जाएगी । अभी से मंगवाने वालों के लिए मूल्य में 50 प्रतिशत छूट दी जाएगी ।



వైదిక పంచ మహాయజ్ఞ విధి (తెలుగులో) పునః ప్రచురణ రూ।। 100/- లకు 10 పుస్తకాలు. ఇదే విధముగా హిందీలో కూడ డబుల్ కలర్‌లో వైదిక సంధ్యా అగ్నిహోత్ర విధి పుస్తకమును ప్రచురించడం జరిగినది. వేల రూ।। 20/- కాని ఎక్కువ సంఖ్యలో తీసుకున్న వారికి రూ।। 12/- చొప్పున ఇవ్వబడును. అధిక సంఖ్యలో తెప్పించుకుని వేదప్రచారానికి తోడ్పడగలరు.

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR

*Editor*: VithalRao Arya acharyavithal@gmail.com

సంపాదకులు : విఠల్‌రావు ఆర్య, ప్రధాన్, ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ సుల్తాన్‌బజార్, హైదరాబాదు-95 Ph.No. 24753827,Email : acharyavithal@gmail.com
संपादकः श्री विट्ठल राव आर्य प्रधान सभा ने सभा की ओर से आकृति प्रेस चिक्कड़पल्ली में मुद्रित करवा कर प्रकाशित किया।
प्रकाशकः आर्य प्रतिनिधि सभा आं.प्र.-तेलंगाना सुल्तान बाज़ार, हैदराबाद तेलंगाना-९५